క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి



రైతులతో మాట్లాడుతున్న కృష్ణారావు

మెట్‌పల్లి: కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని ధర్మపురి దేవస్థానం కమిటీ మాజీ అధ్యక్షుడు జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని జగ్గాసాగర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోళ్లను ఇంకా ప్రారంభించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులకు ఆయనకు వివరించారు. బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సమ్మేళనాలపై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డితో పాటు నాయకులు ఇల్లెందుల రాజు, బండి ప్రశాంత్, డబ్బా రాజిరెడ్డి, రాజేశ్వర్, ప్రసాద్, రాజేశ్, గణేశ్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ కొనుగోలు కేంద్రంలో మంగళవారం కురిసిన భారీ వర్షంతో తడిసిన ధాన్యాన్ని బుధవారం ఎంపీపీ జాజాల భీమేశ్వరి పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు చేపడుతామని, నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. నాయకులు జాజాల జగన్‌రావు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించండి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

కొడిమ్యాల: మూడురోజుల నుంచి కురుస్తున్న వడగళ్ల వానతో నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.30వేల పరిహారం తక్షణమే సర్వే చేసి ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే విపత్తు కింద రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నిధులు వేసి నష్టపోయిన రైతులకు ఇవ్వాలన్నారు. బీజేపీ నాయకులు నీలగిరి గంగారావు, చల్లా శ్రీనివాసరెడ్డి, వద్లకొండ, బుచ్చిరాములు, దానవేని రామచంద్రరావు, కడకుంట్ల శోభన్, నాగరాజు, అరుణ్ కుమార్, సాయిబాబా, మహేందర్, బొల్లారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బట్ట సంచులే వాడాలి

కోరుట్లటౌన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బట్ట సంచులే వాడాలని మున్సిపల్ కమిషనర్ అయాజ్ కోరారు. ఈ మేరకు పట్టణంలో కిరాణం, ప్లాస్టిక్ ఏజెన్సీల్లో బుధవారం మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు తనిఖీ చేపట్టారు. కొన్ని దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుని, జరిమానా విధించారు. తనిఖీల్లో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మెప్మా సీవో శివకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు పుస్తకాలు అందజేత

కోరుట్లరూరల్: గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు పూదరి నిశాంత్ కార్తికేయ పుస్తకాలు అందజేశాడు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గ్రూప్–1కు సిద్ధమవుతున్న నాగునూరి నరేష్‌కు బుక్స్‌తో పాటు రూ.5వేలు అందజేశారు. అదేవిధంగా గ్రూప్–4కు సిద్ధమవుతున్న వెంకటరెడ్డి శిరీషకు పుస్తకాలు అందజేశారు.

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం



రైతులతో మాట్లాడుతున్న నాగి శేఖర్

కొడిమ్యాల: రైతులు వడ్లను ఐకేపీ సెంటర్లకు తీసుకొని వచ్చి 15రోజులైనా కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని యూత్ కాంగ్రెస్ కరీంనగర్ పార్లమెంటరీ మాజీ కార్యదర్శి నాగి శేఖర్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నమిలికొండ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన ప్రతీ రైతుకు ఎకరాకు రూ.50వేల పరిహారం చెల్లించాలని, లేకుంటే రెండు రోజుల్లో రైతులతో కలసి ఆందోళన చేపడతామన్నారు. కాంగ్రెస్ నాయకులు గుంటుక జితేందర్, శ్రీనివాస్‌రెడ్డి, కొండ కొమురయ్య, మీనయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

వాడీవేడిగా మండల సమావేశం

- పెండింగ్ బిల్లులపై ప్రశ్నలవర్షం
- తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని విపక్ష సభ్యుల నిరసన



నిరసన తెలుపుతున్న విపక్ష సభ్యులు



మండల సమావేశంలో బిల్లుల పెండింగ్‌పై అధికారులను ప్రశ్నిస్తున్న సర్పంచ్‌లు

పెగడపల్లి: పెగడపల్లి మండల సాధారణ సమావేశం వాడీవేడిగా సాగింది. అప్పు చేసి అభివృద్ధి పనులు చేపడితే బిల్లులు రాక ఆర్థికంగా అవస్థలు పడాల్సి వస్తోందని పలువురు సర్పంచ్‌లు అధికారులపై మండిపడ్డారు. వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ అధికారులు, పాలకులు అటువైపు కన్నెత్తి చూడలేదని పేర్కొంటూ విపక్ష సభ్యులు తడిసిన ధాన్యం చూపుతూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

మండల సాధారణ సమావేశం ఎంపీపీ శోభ అధ్యక్షతన బుధవారం జరిగింది. నామాపూర్‌లో మెగా పల్లెప్రకృతి వనం పేరిట రూ.21లక్షలు ఖర్చు చేయించారని, పనులు చేసి రెండేళ్లు దాటిన నయాపైసా ఇవ్వకుండా తనను అధికారులు ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బలవంతంగా తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనులు చేయించారని, తొమ్మిది నెలలు గడిచినా నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్‌లు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి అధికారులపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోయి రైతులు అవస్థలు పడుతున్నా మండల స్థాయి అధికారులు గానీ, పాలకులు కేంద్రాల వైపు కన్నెత్తి చూడకపోవడాన్ని నిరసిస్తూ ఎంపీటీసీలు శోభ, విజయలక్ష్మి, సుప్రియ, అంజయ్య, సర్పంచ్‌లు శోభారాణి, మహేందర్‌రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందేలా చూడాలని, ధాన్యం తూకాలు వేయడం ప్రారంభించాలని కోరారు. రూ.కోట్లు వెచ్చించి మన ఊరు–మన బడి పథకం కింద పాఠశాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రభుత్వం వాటి నిర్వహణ బాధ్యతలు చూసుకునే స్వీపర్లు లేక స్కావెంజర్లను నియమించక లేకపోతోందని సర్పంచ్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడుమోటలపల్లిలో ధాన్యం కొనుగోలు కోసం ప్రభుత్వ భూమి కేటాయించాలని ల్యాగలమర్రి ఎంపీటీసీ అంజయ్య, మండలానికి మంజూరైన బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి స్థలం లేక జగిత్యాలలో పాఠశాల నిర్వహిస్తున్నారని, పక్కా భవనం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సర్పంచ్ శ్రీనివాస్ తహసీల్దార్ కృష్ణచైతన్యను కోరారు. మిషన్ భగీరథ ద్వారా నామాపూర్ గ్రామానికి చుక్కనీరు రావడం లేదని, అలాంటప్పుడు నీటి సరఫరా కోసం పైపులైన్ ఎందుకు వేశారని సంబంధిత ఏఈలు రాహుల్, హరిబాబుపై సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. సీపీఆర్ విధానంపై వైద్యాధికారి నరేశ్ అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీపీ శోభ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మండలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపుల విషయమై మంత్రి ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ నిర్మల, వైస్ ఎంపీపీ గంగాధర్, విండో చైర్మన్లు భాస్కర్‌రెడ్డి, వేణుగోపాల్, సూపరింటెండెంట్ చక్రధర్, ఎంపీవో మహేందర్, వైద్యాధికారులు విక్రమ్, నరేశ్, ఏఈలు శ్రీనివాస్, మధు, షంషేర్ అలీ, హరిబాబు, రాహుల్, కీర్తిమా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర, ఏపీవో వేణు, ఏపీఎం సమత, ఏఈవో నవీద్ అహ్మద్ పాల్గొన్నారు.

మట్టిరోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చాలి

- అంచనాలు వేయాలని ఎమ్మెల్యే ఆదేశం
- 13 అంశాలకు మున్సిపల్ సమావేశంలో ఆమోదం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల: మున్సిపల్ పరిధిలోని ప్రతీ వార్డులో సిమెంట్ రోడ్లు ఉండేలా అంచనాలు తయారు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం ఆయన కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని శివారు కాలనీల్లో మట్టిరోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు నిధులు ఇస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలు ఆయా వార్డుల కౌన్సిలర్ల నుంచి తీసుకుని డ్రైనేజీలు, సీసీరోడ్లకు ఎన్ని నిధులు అవసరం ఉంటుందో అంచనాలు వేసి ఇవ్వాలన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే క్రమంలో కోనేరు ప్రాంతాన్ని పరిశుభ్రంగా చేయించామన్నారు. జూన్‌లో రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని అన్ని వార్డుల్లో దెబ్బతిన్న కల్వర్టులను బాగు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికులకు డ్రయినేజీలను శుభ్రం చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గంబూట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, వైస్‌చైర్మన్ గడ్డమీద పవన్, కమిషనర్ ఆయాజ్, డీఈఈ అభినయ్, టీపీవో ప్రవీన్, టీపీఎస్ రమ్య, జేఏవో శివ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ తిరుపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్‌కు సన్మానం

కోరుట్ల: కోరుట్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సన్మానించారు. ఈ మేరకు క్యాంప్ ఆఫీస్‌లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం బుధవారం ఎమ్మెల్యేను కలిశారు. అధ్యక్షుడు బద్ది నర్సయ్య, ఉపాధ్యక్షుడు కొంపెల్లి సురేశ్, కార్యదర్శి బైరి విజయ్, ట్రెజరర్ చిలివేరి రాజశేఖర్, సభ్యులు ఇజాజ్, సంగ విజయ్‌సాయి, అరుణ్‌ను సత్కరించారు.

వేసవిలో ఇంటింటికీ భగీరథ నీరు అందించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి: వేసవిలో ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందించాలని పలువురు కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో బుధవారం చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాజరయ్యారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికీ భగీరథ నీటిని సరఫరా చేసేలా చూడాలని కౌన్సిలర్లు కోరారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. సమావేశంలో మొత్తం 19 అంశాలను ప్రవేశపెట్టగా, వాటికి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా అమోదం తెలిపారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రామ్‌లు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

కాకతీయ కాలువకు మరమ్మతు పనులు

మెట్‌పల్లి: కాకతీయ కాలువకు మరమ్మతు చేపట్టడానికి ప్రభుత్వం రూ.7.60కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో బుధవారం ఇందుకు సంబంధించిన పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీరమేశ్, ఎంపీటీసీ శేఖర్, ఎస్సారెస్పీ ఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తూకం ఆధారంగా కిరాయి చెల్లించాలి



ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవిస్తున్న లారీ అసోసియేషన్ సభ్యులు

జగిత్యాల: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం ఆధారంగా కిరాయి చెల్లించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను బుధవారం జగిత్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిల్లర్లు లారీలను సీరియల్ ప్రకారంగా లోడింగ్, అన్‌లోడింగ్ చేయాలని, కొనుగోళ్లలో తప్ప తాలు పేరుతో మిల్లర్లు తిప్పి పంపిన ధాన్యంపై కిరాయి నష్టపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు అబ్దుల్ కలీం, ఉపాధ్యక్షుడు కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చావుస్, జాయింట్ సెక్రటరీ వాజీద్, నాయకులు బషీర్, భూమయ్య ఉన్నారు.

నేత్ర శస్త్రచికిత్సలు చేపట్టాలి

జగిత్యాల: జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నేత్ర శస్త్రచికిత్సలు చేపట్టాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వైద్యులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆయన సందర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో నేత్ర శస్త్ర చికిత్సలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయని, నేత్ర శస్త్ర చికిత్సలు త్వరగా ప్రారంభించాలన్నారు. ఆయన వెంట సూపరింటెండెంట్ రాములు, వైద్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

సారంగాపూర్: మండలంలోని రంగపేట, ఒడ్డెర కాలనీ గ్రామాల్లో సారంగాపూర్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్.. అదనపు కలెక్టర్ బీఎస్ లతను కోరారు. ఈ మేరకు బుధవారం సారంగాపూర్ సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు పల్లపు బాపిరాజు ఆధ్వర్యంలో రెండు గ్రామాల రైతులు ఎమ్మెల్యేను కలిసి చాలా ఏళ్లుగా ఈ రెండు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఈ రెండు కేంద్రాలను ఎత్తివేయడంతో తమకు ఇబ్బంది అవుతోందని ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే అదనపు కలెక్టర్‌కు లేఖ రాశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రాల ఏర్పాటుకు అదనపు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు విండో వైస్‌చైర్మన్ పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ నేడు అవగాహన సదస్సు

జగిత్యాల: పట్టణంలోని వాసవి వెల్ఫేర్ సొసైటీలో భారతీయ జీవిత బీమా విక్రయ నైపుణ్యంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.

✦ ఈటల రాజేందర్‌ను విమర్శించే హక్కు రేవంత్‌రెడ్డికి లేదు

సారంగాపూర్: ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్‌ను విమర్శించే హక్కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి లేదని తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు, బీజేపీ నాయకుడు నారపాక అశోక్ అన్నారు. ఈ మేరకు బుధవారం బీర్‌పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ తెలంగాణ ఏర్పాటు కోసం సర్వస్వం ధారపోశాడని, తెలంగాణ ఊసే ఎత్తని రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఈటలపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

✦ మస్కట్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలకు శంకర్‌కు ఆహ్వానం

రాయికల్: ఒమన్‌లోని మస్కట్‌లో 28న నిర్వహించనున్న అంబేడ్కర్ జయంతి వేడుకలకు పట్టణానికి చెందిన కాయితి శంకర్‌కు మస్కట్ అంబేడ్కర్ సేవా సమితి ఇంటర్నేషనల్ అధ్యక్షుడు గాలిగాని రాజు నుంచి ఆహ్వానం అందినట్లు బుధవారం శంకర్ తెలిపారు.

✦ 28న అర్చక సంఘం సమావేశం

జగిత్యాల: జిల్లా కేంద్రంలో అర్చక సంఘం భవనంలో దూపదీప నైవేద్యంపై 28న ఉదయం 9గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు అర్చక సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు మహేంద్రచార్య తెలిపారు. సమావేశంలో ప్రవీణ్‌కుమార్, నాగరాజు, రాజశేఖర్‌శర్మ పాల్గొన్నారు.

✦ కంటివెలుగు శిబిరం ప్రారంభం

మల్యాల: విమల మండలంలోని ముత్యంపేట గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ కొండపల్కల రాంమోహన్‌రావు, ఎంపీపీ మిట్టపల్లి విమల, సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సామల రేణుక ప్రారంభించారు.

✦ వర్షకొండలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ జాజాల భీమేశ్వరి ప్రారంభించారు. ఎంపీడీవో ప్రభు, సర్పంచ్ దొంతుల శ్యామల, ఉపసర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు వెంకట్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

✦ పదవులను కాపాడుకోవడానికే విమర్శలు

బుగ్గారం(ధర్మపురి): మంత్రి ఈశ్వర్ మెప్పు పొందడానికి, తమ పదవులను కాపాడుకోవడానికే డీసీసీ అధ్యక్షుడు అడ్లూరిపై స్థానిక నాయకు స్థాయి మరచి తీవ్ర విమర్శలు చేస్తున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ మేరకు ధర్మపురి పట్టణంలోని కాంగ్రెస్ నియోజకవర్గ కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి బీఆర్‌ఎస్ నాయకుల తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు మొగిలి, మండలాధ్యక్షుడు రాజేశ్, నాయకులు తిరుపతి, సుముఖ్, ఇఫ్తికార్, శ్రవణ్, దేవవరం, మహేశ్, శ్రీకాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జగిత్యాల డీఎస్పీ తల్లి అంత్యక్రియలు పూర్తి



నివాళి అర్పిస్తున్న ఎస్పీ భాస్కర్

జగిత్యాలక్రైం: జగిత్యాల డీఎస్పీ రత్నపురం ప్రకాశ్ తల్లి నర్సుబాయి మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ఉదయం ఆమె అంత్యక్రియలు నిర్మల్ జిల్లా బోథ్ మండల కేంద్రంలో నిర్వహించారు. కాగా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆమె భౌతిక కాయానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ డీఎస్పీ కుటుంబాన్ని పరామర్శించారు. మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి, పలువురు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం



వరిధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

కథలాపూర్: వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని గంభీర్‌పూర్, తాండ్ర్యాల గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న వరిపొలాలను, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరిధాన్యం పరిశీలించారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, ఎంపీపీ జవ్వాజి రేవతి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ దాసరి గంగాధర్, కిరణ్‌రావు, బద్దం మహేందర్, పోతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

మేడిపెల్లి: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు అన్నారు. ఈ మేరకు బుధవారం భీమారం మండలంలోని గోవిందారం, రాజలింగంపేట్, పసునూరు, దేశాయిపేట్, మన్నెగూడెం గ్రామాల్లో అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ హరిచరణ్‌రావు, ఎంపీపీ ఉమాదేవి, సర్పంచ్‌లు వెంకటేశం, ఏఎంసీ చైర్మన్ ఉదగిరి రమ్య పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల: దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని కొండాపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షానికి తడిసిన రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన పడొద్దన్నారు. కొడిమ్యాల సింగిల్‌విండో చైర్మన్ మేనేని రాజనర్సింహారావు, సర్పంచ్ మమత, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొనుగోటి కృష్ణారావు, మల్యాల ఏఎంసీ చైర్మన్ కోరండ్ల నరేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపీటీసీ సామల లక్ష్మణ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పులి వెంకటేశ్ పాల్గొన్నారు.

రైతులందరినీ ఆదుకుంటాం

మల్యాల: అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. వడగళ్ల వానకు పంట నష్టపోయిన రైతుల పొలాలను బుధవారం ఎమ్మెల్యే పరిశీలించారు. చొప్పదండి నియోజకవర్గంలో పంట నష్టపోయిన 3వేల ఎకరాలకు ఒక్కో ఎకరానికి రూ.10వేల చొప్పున రూ.30లక్షలు విడుదలయ్యాయని, త్వరలో రైతుల ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. వడగళ్ల వానతో నష్టపోయిన పంటల వివరాలతో నివేదిక రూపొందించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధికారి సురేశ్‌కుమార్, మండల వ్యవసాయాధికారులు కె.చంద్రదీపక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కోరండ్ల నరేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పీఏసీఎస్ చైర్మన్ బోయినపల్లి మధుసూదన్‌రావు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్ పాల్గొన్నారు.

మున్సిపల్‌లో ఉపాధి పథకం అమలు చేయాలి



ర్యాలీ నిర్వహిస్తున్న కూలీలు

రాయికల్: రాయికల్ మున్సిపల్‌లో ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలని కోరుతూ బుధవారం తెలంగాణ కూలీ బిడ్డల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు దేవవరం మాట్లాడుతూ రాయికల్ మున్సిపల్‌లో ఉపాధిహామీ పథకాన్ని తొలగించడంతో పట్టణంలోని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉపాధిహామీ పథకాన్ని అమలు చేయాలన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు రమణరెడ్డి, సుమలత, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సంధ్యారాణి

రాయికల్: కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి కోరారు. ఈ మేరకు బుధవారం మండలంలోని భూపతిపూర్, ఇటిక్యాల, అయోధ్య, అల్లీపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చంద్రశేఖర్, సామల్ల లావణ్య, జీవన్‌రెడ్డి, గంగారెడ్డి, ఎంపీటీసీలు మహేశ్వర్‌రావు, మోర విజయలక్ష్మి, ఏపీఎం చక్రవర్తి పాల్గొన్నారు.

ధర్మపురి మార్కెట్‌లో..

బుగ్గారం(ధర్మపురి): ధర్మపురి వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం వరిధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. డీసీఎంఎస్ చైర్మన్ డా.ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి కొనుగోళ్లను ప్రారంభించారు. ఎంపీపీ చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, నాయకులు సొల్లు నరేశ్, అక్కనపెల్లి సునీల్ కుమార్, అయ్యోరి వేణుగోపాల్, అప్పాల వసంత్, సంగి శేఖర్, జెట్టి రాజన్న, వీరవేని రాజమల్లయ్య, మామిడి శ్రీనివాస్, వెంకటి పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

ఇబ్రహీంపట్నం: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరుతూ 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని బుధవారం మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రభుకు, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి వెంకట్‌కు, తహసీల్దార్ మహేశ్వర్‌కు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నేమూరి లతకు వినతిపత్రాలు సమర్పించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాణి, సంఘం సభ్యులు వినయ్‌కుమార్, సరిత, నిరోష, రమేశ్, రాకేశ్, దివాకర్, గంగలక్ష్మణ్, మనోజ్, రాజశేఖర్, ప్రసాద్, మహేందర్ పాల్గొన్నారు.

ధాన్యం పరిశీలన



ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నం: అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని బీజేపీ నిజామాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ గుంటుక సదాశివం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని వర్షానికి దెబ్బతిన్న నువ్వు పంట, తడిసి కొట్టుకుపోయిన వరిధాన్యాన్ని ఆయన పరిశీలించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, జెడ్పీ మాజీ చైర్మన్, నాయకురాలు తుల ఉమ, మాజీ జెడ్పీటీసీ సునీత, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, జిల్లా నాయకులు డాక్టర్ యాదగిరి, మండల అధ్యక్షుడు జకరయ్య, కార్యదర్శి సుంచు రణధీర్, గుండేటి సతీశ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బొడ నవీన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పుస్తెం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.